# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 12 - అక్టోబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 73 పేజీలు 08 వెల : 6/-


## 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపొచ్చు

- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కేసులో హైకోర్టు
- ఎలక్షన్ నోటిఫికేషన్‌పై స్టే లేదన్న ధర్మాసనం
- రిజర్వేషన్ల పెంపుపై మాత్రమే స్టే విధింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీసీ రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పంచాయతీ రాజ్ చట్టం-2018లో రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతూ సెప్టెంబర్ 26న జారీ చేసిన జీవోలు 41, 42లపై మాత్రమే స్టే ఇస్తున్నట్టు హైకోర్టు స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వలేదని చెప్పింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యాక కోర్టుల జోక్యానికి వీల్లేదనీ, అందుకే ఎన్నికల నోటిఫికేషన్‌లో జోక్యం చేసుకోలేదని వివరించింది. జీవో 9 ప్రకారం బీసీ రిజర్వేషన్లు 25 నుంచి 42 శాతానికి పెంచడం వల్ల మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి పెరిగిన నేపథ్యంలో జీవోలు మూడింటిపైనా స్టే విధిస్తున్నట్టు చెప్పింది. ప్రధాన కేసుల్లోని మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. వికాస్ కిషన్‌రావ్ గవాలీ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దని నిర్దేశించిందని గుర్తు చేసింది. ఈ మేరకు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్టు తెలిపింది. అందుకే 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోపై స్టే విధిస్తున్నామని పేర్కొంది. జీవో వల్ల 50 శాతానికి మించిన 17 శాతం సీట్లను ఓపెన్ కేటగిరీ



సీట్లుగా నోటిఫై చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవచ్చని స్పష్టం చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ప్రక్రియలో జోక్యం చేసుకోవద్దన్న వాదనలు తమ ముందుకు వచ్చాయనీ, వాదనలు ప్రాథమిక దశలోనే ఉన్నందున సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన రాహుల్ రమేశ్‌వాఘ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆధారపడి మధ్యంతర ఉత్తర్వులు ఇస్తున్నట్టు వెల్లడించింది.

### ధాన్యం దిగుబడిలో

## తెలంగాణ అరుదైన రికార్డు

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

ధాన్యం దిగుబడిలో తెలంగాణా రాష్ట్రం అరుదైన రికార్డు నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీజన్ లో చేపట్టాల్సిన ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన రైతాంగ అనుకూల విధానాలతోటే ఇది సాధ్యపడిందని ఆయన స్పష్టం చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ధాన్యం దిగుబడి లో అత్యధికంగా 148.3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణా చరిత్ర పుటల్లో నిలచిందని మంత్రి ప్రకటించారు. తాము అధికారంలోకి వచ్చాక సాగు సంబంధించిన మూడు పంటలలో ఒక పంట మరో పంటతో పోటీ పడుతూ మూడు పంటలలోను ధాన్యం దిగుబడి లో రికార్డు సృష్టించిందన్నారు. సీజన్ లో 148.3 లక్షల దిగుబడి అందుకు తార్కాణమన్నారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని ఆయన చెప్పారు. 22 వేల నుండి 23 వేల కోట్ల వ్యయంతో ధాన్యం కొనుగోలు చేస్తామని ఆయన చెప్పారు. దిగుబడి అయిన మొత్తంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు, 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకాలు ఉన్నాయన్నారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 8342 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామన్నారు. అందులో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్,సిద్దిపేట, నల్లగొండ జిల్లా కేంద్రాలలో ఇప్పటికే 1205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనకై అధికారులు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పై ఈ నెల 16 న హైదరాబాద్ లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోళ్ల పై ప్రభుత్వం రూపొందించిన విధి విధానాలను ఇప్పటికే క్షేత్ర స్థాయిలో అధికారులకు పంపించామన్నారు. అక్టోబరు 1 న ప్రారంభంఅయిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ జనవరి రెండో వారంలో పూర్తి అవుతాయన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొనుగోళ్ల అంశాన్ని ఆయన ప్రస్తావిస్తూ రెండు లక్షల 83 వేల 18 ఎకరాల విస్తీర్ణంలో జరిగిన సాగులో 7.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్, శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామ్యేల్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, గ్రంధాలయం చైర్మన్ అవేజ్ చిస్తీ, జడ్పీ సీఈఓ శోభా రాణి, ఆర్ డి ఓ లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ యస్ ఈ రవీందర్, జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పౌర సరఫరా మేనేజర్ హరికృష్ణ సివిల్ సప్లై అధికారి రోజరాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ యుగానికి చిహ్నంగా టీస్క్వేర్

### ఐకానిక్ రూపంలో టీస్క్వేర్ : సీఎం రేవంత్‌రెడ్డి.. అంతర్జాతీయ స్థాయి ఆకర్షణగా అభివృద్ధి

నేడు తుంగతుర్తికి సీఎం రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన టీస్క్వేర్ ప్రాజెక్టును అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఆకర్షించేలా, ఐకానిక్ బిల్డింగ్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాయదుర్గంలోని ఐటీ కారిడార్‌లో ఈ ప్రాజెక్టు అత్యాధునిక సౌకర్యాలతో, ఆకర్షణీయంగా నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. శనివారం ఐసీసీసీ లో వి-హబ్, ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ం "లిలిహైదరాబాద్‌కు కొత్త పబ్లిక్ డెస్టినేషన్‌గా నిలిచేలా టీస్క్వేర్‌ను ఎంటర్‌టైన్‌మెంట్, టూరిజం, ఫుడ్, బిజినెస్ కలయికగా అద్భుతమైన మాల్ కాంప్లెక్స్‌గా తీర్చిదిద్దాలి. ఇది 24 గంటలూ సజీవంగా ఉండే ప్రాంతంగా మారాలని ఆదేశించారు. అధికారులు సమర్పించిన డిజైన్‌లను పరిశీలించిన సీఎం వాటికంటే మెరుగైన సృజనాత్మక నమూనాను రూపొందించాలని సూచించారు. భవిష్యత్ డిజిటల్ యుగానికి అనుగుణంగా, ఆకర్షణీయ లైటింగ్, భారీ డిజిటల్ డిస్‌ప్లేలు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు కలిగిన చైతన్యవంతమైన వేదికగా మారాలని పేర్కొన్నారు. నిర్మాణ పనులు నవంబరు నెలాఖరుకల్లా ప్రారంభం కావాలని ఆదేశించారు. జైకా ఫండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఆపిల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యమయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

#### ఏఐ హబ్ - ఒకే వేదికపై ఇన్నోవేషన్

రాష్ట్రంలోని అన్ని ఏఐ స్టార్టప్‌లు, ప్రాజెక్టులను ఒకే వేదికపైకి తీసుకురావడం 'ఏఐ ఇన్నోవేషన్ హబ్' లక్ష్యం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధన సంస్థలు, కంపెనీలతో భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏఐ నైపుణ్యానికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏఐ ఆధారిత ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడానికి 'ఫండ్ ఆఫ్ ఫండ్స్'



ఏర్పాటు అవసరం అని తెలిపారు. 2024 నుంచే ప్రభుత్వం గ్లోబల్ ఏఐ సమ్మిట్, ఏఐ సిటీ ప్రాజెక్ట్, తెలంగాణ ఏఐ రైజింగ్ చాలెంజ్, క్యాటలిస్ట్ ప్రోగ్రామ్ వంటి పథకాలు చేపట్టిందని వివరించారు.

నేడు తుంగతుర్తికి సీఎం రేవంత్ : సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో మాజీ మంత్రి లిలిరాంరెడ్డి దామోదర్‌రెడ్డిలిలి సంతాప సభకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలూ పాల్గొననున్నారు.

## 16న రాష్ట్ర క్యాబినెట్



7లో..

### నాణ్యమైన విద్యను అందించడమే

## ప్రజాప్రభుత్వ ధ్యేయం



మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి


నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని కొండపర్తి క్రాస్ చేన్నాపురం తోగు వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను, లవ్వల స్టేజి జలగలంచ వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జలగలంచ, చేన్నాపురం తోగు గుత్తి కోయ గూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని అయినప్పటికీ గుత్తి కోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

మిగతా 7లో..

## బనకచర్లతో పెనుముప్పు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎపి ప్రభుత్వం కేంద్రం సహకారంతో బనకచర్లపై ముందుకెళ్తుం టే తెలంగాణ ప్రభుత్వం మాత్రం పట్టించుకోకుండా పరోక్షంగా స హకరిస్తోందని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు ధ్వ జమెత్తారు. బనకచర్ల ప్రాజెక్టును కొనసాగిస్తున్నామని కేంద్ర మం త్రి సిఆర్ పాటిల్ సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారన్నారని చెప్పారు. 20 రోజుల కింద సిఆర్ పాటిల్ లేఖ రా సినా రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు స్పందించలేదని మండిపడ్డారు. వరద జలాల పై ప్రాజెక్టు రిపోర్టులు ఆమోదించకూడదు అని.. కానీ, బనకచర్ల ప్రాజెక్టు పిఎఫ్ఆర్ పరిశీలిస్తున్నామని కేంద్రం రాసిన లేఖపై రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పం దించలేదని ధ్వజమెత్తారు. కేంద్రం అండతో ఎపి ప్రభుత్వం బనకచర్లపై ముం దుకెళ్తోందని, రేవంత్‌రెడ్డి దీన్ని అడ్డుకోపోగా..పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టు డిపిఆర్‌ను పరిశీలిస్తున్నామని కేంద్ర మంత్రి లేఖ రాశారని, దీనిపై రేవంత్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. బనకచర్లపై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ లేఖపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో శనివారం బిఆర్ఎస్ నేతలతో కలిసి హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. %బాశ్రీంశీ =ఘుs% - తెలంగాణ ఐకానిక్‌గా టీస్క్వేర్ %బాsజవతీఱంవవఎవత్% మరిన్ని కనుగొనండి వ్యవసాయ ఉత్పత్తులు టెక్ ట్రెండ్స్ నివేదిక వ్యాపార సలహా సేవలు సాంకేతిక




గాడ్జెట్లు ఈ-పేపరు చందా వార్తా సేవ లైఫ్ స్టైల్ బ్లాగ్ జీవిత బీమా పాలసీలు ఆరోగ్య బీమా తాజా వార్తలు సేవ ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, సిఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ పాలిట బనకచర్ల ప్రాజెక్టు పెను ప్రమాదంగా మారబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై బిఆర్ఎస్ చెప్పినవన్నీ నిజమవుతున్నాయన్నారు. కమీషన్ల కోసం సిఎం రేవంత్ రెడ్డి బనకచర్లకు సహకరిస్తున్నారని ఆరోపించారు. 423 టిఎంసిల గోదావరి జలాలను ఎపి మళ్లిస్తోందని ఆరోపించారు. నీళ్లు తరలించుకుపోతున్నా సిఎం రేవంత్‌రెడ్డి స్పందించట్లేదని విమర్శించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
12-10-2025
2

## బోనస్ చెల్లించాలంటూ కోటగిరిలో రైతుల మహాధర్నా..

### తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు...



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
కర్షకులు సన్నారకం దాన్యం పండించాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి సర్కార్, సన్న రకం దాన్యం పండించిన అన్నదాతలకు క్వింటాల్కు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లిస్తామని ప్రకటించారు, ప్రకటించిన విధంగా గత వర్షాకాలంలో రైతులకు ప్రభుత్వం బోనస్ ఖాతాలో వేశారు. యాసంగి సీజన్లో పండించిన రైతులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1600 కోట్ల రూపాయలు బోనస్ చెల్లించవలసి ఉండగా, వర్షాకాలం సీజన్ పూర్తవుతున్న ,ఇప్పటివరకు యాసంగి సీజన్ కు సంబంధించిన బోనస్ రైతుల ఖాతాలో జమ కాకపోవడంతో, బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో పార్టీలకు అతీతంగ మండల రైతులు మహాధర్నా నిర్వహించారు, ముందుగా రాస్తారోకో నిర్వహించి అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం ముందు భారీ ఎత్తున రైతులు బైఠయించి మహాధర్నా నిర్వహించారు. రైతులకు బోనస్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక స్పష్టత ఇవ్వలేదంటూ రైతు నాయకులు తీవ్రంగా ఆరోపించారు. రైతుల పక్షాన తెల్ల రవిహారైతు నాయకుడు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కార్ హామీలు ఇచ్చి వాటిని పూర్తిగా నెరవేర్చకుండా రైతుల్ని మోసం చేస్తుందని తీవ్రస్థాయిలో ఆరోపించారు. వర్షాకాలం సీజన్ పంటలు దగ్గరికి వస్తున్నప్పటికీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ విడుదలపై ఒక ప్రకటన చేయకపోవడం దారుణమని, ఆయన ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ వారంహాలోపల రైతులకు యాసంగి సీజన్ లో పండించిన రైతులకు బోనస్ విడుదల చేయాలని, ఈ వానకాలం సీజన్లో పండించిన రైతులకు ఎప్పటి వరకు బోనస్ ఇస్తారో స్పష్టత ఇవ్వాలంటూ, తెల్ల రవి డిమాండ్ చేశారు.

## ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన ర్యాలీ...

### బట్ట సంచులను పంపిణీ చేసిన విద్యార్థులు...




**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**
బోధన్ పట్టణం ఆచన్ పల్లి లోని ఇందూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు శనివారం తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో పర్యావరణ విద్య కార్యక్రమంలో భాగంగా ఎకోక్లబ్స్ ని ఏర్పాటుచేసి ప్లాస్టిక్ నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఆచన్ పల్లి లోని ప్రధాన రహదారుల వెంట ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వాడకం ద్వారా పర్యావరణానికి కలిగే నష్టంపై ప్రజలకు,వ్యాపార సముదాయాల వారికి వివరించారు.వారికి బట్టతో కుట్టిన 400వందల చేతి సంచులను పంపిణి చేస్తూ అవగాహన కల్పించారు.బట్టతో అధిక సంఖ్యలో చేతి సంచులను తయారు చేసిన 6వ తరగతి నిత్యరెడ్డి, 3వ తరగతి ముదాస్సిర్,చిత్రలేఖనం పోటీలలో విజేతలుగా గెలుపొందిన 6వ తరగతి శ్రీ పూర్వి లతో పాటు 15 మంది విద్యార్థులకు బ్యాడ్జీలు,బహుమతులు,పూల మొక్కలను అందించారు.అంతకు ముందు పాఠశాల నుండి పర్యావరణ విద్య ఎకో క్లబ్ ల కన్వీనర్,పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ స్వాతి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి పర్యావరణానికి హాని కలిగించని బట్ట చేతి సంచులను వినియోగించాలన్నారు.ప్రతి గృహిణి మార్కెట్లో వస్తువులు కొనేందుకు వచ్చేటప్పుడు బట్టతో తయారు చేసిన చేతి సంచులు తీసుకొని వినియోగించు కోవాలని కోరారు.వర్షం పడినప్పుడు ఆ నీరు భూమిలోకి ఇంకకుండా ప్లాస్టిక్ అడ్డుపడుతోందన్నారు. దీని వాడకాన్ని తగ్గించి భావితరాలకు అందమైన ప్రకృతిని బహుమతిగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు,ఉపాధ్యాయ బృద్దం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వం గీతా కార్మికులకిచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### మంత్రుల ఇండ్ల ముట్టడికి సిద్ధమవుదాం

### కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లానాయకులు గునిగంటి మోహన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
లికల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రికి,మంత్రులకు ఎన్నిసార్లు రాష్ట్ర కమిటీ తరఫున విన్నవించినా పట్టించుకోవడం లేదని చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లే ఉందిని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లానాయకులు గునిగంటి మోహన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం కల్లుగీత కార్మిక సంఘం చిన్నగూడూరు మండల 4వ మహాసభ చిన్నగూడూరు సొసైటీ అధ్యక్షులు గాడిపెల్లి నరసయ్య అధ్యక్షతన వారి నివాసంలో నిర్వహించగా వారు హాజరై మాట్లాడారు.రాష్ట్ర కమిటీ తరఫున అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చాము, ఎక్సిగ్రేషియా బాధితులే స్వయంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేశారు. అయినా ప్రభుత్వానికి సోయి కూడా లేదు ఇక ఓపిక నశించింది మంత్రుల ఇండ్లు ముట్టడించడానికి సిద్ధమవుదాం అని అన్నారు. బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాడి చెట్లు ఎక్కుతున్నారు.ఇంటికి పెద్దదిక్కు చనిపోతే కుటుంబం ఆగమైపోతుంది. శాశ్వత వికలాంగులైతే కుటుంబం మొత్తం నరకయాతన అనుభవిస్తున్నారు.వీరికి ఇస్తామన్న ఎక్సిగ్రేషియా ఏండ్ల తరబడి పెండింగ్ లో పెడుతున్నారు.ఇట్ల చేస్తే ఈ ప్రభుత్వానికి వీళ్ళ ఉసురు తగులుతుందని అన్నారు. ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఏడాది గడిచినా ఇరవై వేలు మించ లేదు ఈ విధంగా ఇస్తే 10 ఏళ్లు గడిచినా అందరికీ అందవు వృత్తి చేసే వారందరికీ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్సిగ్రేషియా 10 లక్షలకు, మద్యం షాప్ టెండర్లలో 25 % పెంచాలి. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటు న్నాయి. దేశీయ వస్తువులనే వాడండని ప్రధాని మోడీ చెబుతున్నారు. పక్కా ఆర్గానిక్, ప్రకృతి పానీయం నీరా మరియు కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదు ?. ఇన్ని ఏండ్ల లో కేంద్ర బిజెపి సర్కార్ ఒక్క పథకమైనా గీత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిందా తామే పెంచిన జి.ఎస్.టి ని తగ్గించి ప్రజలు పండుగ చేసుకోండని ప్రధాని అంటున్నారు.నిరుపేదలైన వారందరికీ ఇంటికి 20 లక్షలు ఇవ్వండి అప్పుడు సంబరంగా పండుగ చేసుకుంటాము. స్వయం సహాయక సంఘాల సభ్యులని కోటీశ్వరులను చేస్తామంటున్నారు. కల్లుగీత సొసైటీ సభ్యులు స్వయం పోషకంగా జీవిస్తున్నారు కదా వీరి గురించి ఎందుకు ఆలోచించరు.వృత్తిని ఆధునికరించి,నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతీ యువకులకు ఉపాధి కలిగించే ఆలోచన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలిని అన్నారు.అనంతరం చిన్నగూడూరు మండలం కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా గుణగాని వేణు, సలహాదారు భర్తపురం కొమురెల్లి, గౌరవ ఆహ్వానితులు గాడి పెల్లి నరసయ్య, చిన్న గూడూరు మండల కేజీ కేఎస్ అధ్యక్షులుగా బత్తిని రమేష్, ఉపాధ్యక్షులు బెల్లంకొండ శ్రీను, ప్రధాన కార్యదర్శి గంధసిరి వెంకన్న,సహాయ కార్యదర్శి గుణగంటి కృష్ణ, ఆర్గనైజర్ గాడి పెల్లి వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు బొమ్మ కంటి వెంకట్ గౌడ్, గుడె సంపత్, సోషల్ మీడియా కన్వీనర్ ముత్యం రంజిత్,కో కన్వీనర్లు గాడి పెల్లి జీవన్, చేగోని రవీందర్, మహేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గాని నాగేష్,దేశ గాని కృష్ణ, గాడిపెల్లియాకన్న,అప్పయ్య,సోమన్న,మండల పరిధిలోని వివిధ గ్రామాల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు ప్రయోగశాల పరికరాలు అందజేత

**టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్**






మాక్లూర్ మండలం మానిక్ బండార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి దాతృత్వంతో ప్రయోగశాల పరికరాలు అందజేశారు. ఇవి మాత్రమే కాకుండా మూడు కంప్యూటర్లు, ఒక ప్రింటర్, టేబుళ్లు మరియు క్రీడా సామాగ్రిను కూడా అందజేశారు. ఈ పరికరాల మొత్తం విలువ లక్షల్లో ఉంటుందని మండల విద్యాధికారి కె. సత్యనారాయణ తెలిపారు. దాతృత్వ భావంతో పాఠశాలకు సహకరించిన దయానంద్ రెడ్డికు ప్రధానో పాధ్యాయులు, పీడీ గంగాధర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్**



మాక్లూర్ మండలం మానిక్ బండార్ గ్రామానికి చెందిన ప్రమాద బాధితుడు సమీర్కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.28 వేల చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. దుర్గానగర్-దాస్ నగర్ రోడ్డుపై ద్విచక్రవాహనం అదుపుతప్పి సమీర్ గాయ పడగా, ఆయనకు వైద్యం కోసం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించడంతో వినయ్ రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తలారీ డేనియల్ బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వినయ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సికిందర్ పాషా, డి. లచ్చన్న, ఆకుల రవి, లక్కం కిరణ్ కుమార్, పోతాజీ తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోని సమావేశ మందిరంలో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ నుంచి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల తాత్కాలికంగా ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిలిచిపోయి నందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.



## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**




బాన్సువాడ గ్రామీణ మండలం తాడ్కోల్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం నాడు అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి నేటి వరకు బాలికల పట్ల,విద్య, ఆరోగ్యం, లింగ వివక్షత,భద్రత, ఆర్థిక అసమానతలు వివిధ రంగాలలో బాలికలకు వివక్ష కొనసాగుతుంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగం వల్ల బాలికలకు స్వేచ్ఛ సమానత్వం, విద్యా, సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాలలో బాలికలు అన్ని రంగాలలో రాణించడం గర్వించదగ్గ విషయమని, భారతదేశం కూడా అభివృద్ధి పథంలో ప్రయాణించడానికి బాలికలు తమవంతు కృషి చేయడానికి బాల్యదశ నుండే అడుగులు వేయాలని అన్నారు. అనంతరం వ్యాసరచలో బహుమతులు ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ లక్ష్మీబాయి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు కాపర్తి శివరాజులు,మంజుల, శ్రీవాణి, సుజాత, గౌసియా, తదితరులు, పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకానీ**



మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించుచున్నారు. గ్రామ కార్యదర్శి బి చిరంజీవి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శలో యోగలో శిక్షణ

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



యోగా మనిషి జీవితాన్ని సమతుల్యం చేసే శాస్త్రం అని శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రతిరోజూ యోగా సాధన చేస్తే శరీరం ఆరోగ్యంగా, మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయనీ, ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలను తగ్గించే ఉత్తమ మార్గం యోగ అని ఆయన చెప్పారు. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు యోగా అభ్యాసం తప్పనిసరి చేస్తే, విద్యార్థుల మానసిక-శారీరక అభివృద్ధి సహజంగా జరుగుతుందన్నారు. యోగా గురువు ఆత్మకూరి నాగేశ్వరరావు విద్యార్థులకు సూర్యనమస్కారాలు, ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు రేణుక, అమరబోయిన సురేష్ , శ్రీనివాస్, ప్రశాంతి, పుల్లారావు, సుధాకర్, పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## డయల్ 100 కాల్ ద్వారా మహిళా ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బంది

### సన్మానించిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

**టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి**



హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగ్సన్పల్లి గ్రామంలో జరిగిన ఒక ప్రాణాపాయ ఘటనలో, డయల్ 100 సిబ్బంది తక్షణ స్పందనతో ఒక మహిళ ప్రాణాలను కాపాడారు. ఉదయం డయల్ 100కి మహిళ ఆత్మహత్య యత్నం చేస్తోందని సమాచారం అందడంతో, వెంటనే హోమ్ గార్డ్ వరప్రసాద్, జైయానంద్, మరియు రమేష్ కేవలం 5 నిమిషాల్లో సంఘటనా స్థలమైన లింగ్స న్ పల్లి గ్రామానికి చేరుకున్నారు.అక్కడ ఇంటి తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన సిబ్బంది, తక్షణమే సిపిర్ (కార్డీఓ పుల్మనరీ రెసుసైటేషన్) చేసి, బాధిత మహిళను ప్రాణాలతో బయటపెట్టి పోలీస్ వాహనంలో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి సమయస్ఫూర్తి, ధైర్యసాహసం, మరియు సేవా భావం కారణంగా మహిళ ప్రాణాలు కాపాడబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ ముగ్గురు సిబ్బందిని ఘనంగా సన్మానించి, రివార్డ్ మంజూరు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ డయల్ 100 సిబ్బంది చూపిన అప్రమత్తత, స్పందన, సేవా నిబద్ధత ప్రజలకు ఆదర్శప్రాయమైనది అని పేర్కొన్నారు.



TIMES OF VARTHA (12-10-2025)_times of varha main (13-2).qxd 10/12/2025 6:26 AM Page 3



# గుండె పోటుతో ఒకే గ్రామంలో ఇద్దరు మహిళలు మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**

వెంకటాపూర్ మండల కేంద్రంలో శనివారం తెల్లవారు జామున ఇద్దరు మహిళలు గుండెపోటుతో మృతిచెందారు. మండల కేంద్రానికి చెందిన అన్నెబోయిన సరోజన (50) బానోత్ రమ (55)లు ఒకే రోజు ఇరువురు మహిళలు గుండె పోటుతో మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఒకే గ్రామంలో ఇద్దరు మహిళలు మృతిచెందడంతో గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై పార్థివ దేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు చంటి భద్రయ్య మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. సందర్శించిన వారిలో గ్రామకమిటి అధ్యక్షులు నర్ర భద్రయ్య ,మాజీ మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చంటి భద్రయ్య ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్ , మాజీ సర్పంచులు మెడబోయిన అశోక్ , సాధ యాదగిరి ,గడ్డమీది దేవేందర్ , ఎండీ రహిమొద్దిన్ మాజీ ఎంపీటీసీలు దగ్గు ప్రభాకర్ రావు , గాజుల శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు ఆకుల రామయ్య , శెట్టి శ్రీధర్ , చిగురు దేవేందర్ , మంద రవి చిట్టిమల్ల ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం 16మంది తెలంగాణ ఎంపీలు రాజీనామా చెయ్యాలి

**మల్లంపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ మొర్రి రాజు యాదవ్**



**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**

బీసీల ఆత్మగౌరవంతో చెలగాటమాడుతుంది. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒకరు రాష్ట్రంలో అధికారంలో ఉంటే ఇంకొకరు కేంద్రంలో అధికారం లో ఉన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీని అడగాల్సిందిపోయి ప్రతిపక్ష పార్టీగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని అనడం చాలా హేయమైన చర్య. ఈరోజు కాంగ్రెస్ పార్టీకి బిజెపి పార్టీలకు బీసీలపైచికిత్స శుద్ధి ఉంటే కేంద్రంపై తెలంగాణ బిజెపి ఎంపీలు ఒత్తిడి తీసుకొచ్చి 9 షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కలిపించడంకోసం కోసం 16 మంది ఎంపీలు రాజీనామా చేయాలి. కేంద్రంలో 8 కాంగ్రెస్ పార్టీ ఎంపీలు 8 బిజెపి పార్టీ ఎంపీ కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావలసింది పోయి ఒకరిని ఒకరు దూషించుకుంటూ బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అసంపూర్ణమైన జీవోలు తీసుకువచ్చి బీసీలను అయోమయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీగా మా నాయకులు అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎట్లా విస్మరించి మా పార్టీ పై ఏలా నిందలు వేస్తుందో చెప్పాలి. అసెంబ్లీ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టిన రోజునే మా నాయకులు అసమగ్రంగా జీవోలు తీసుకువచ్చి బీసీలను మోసపూర్చే చర్యలు చేయవద్దని బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 9వ షెడ్యూల్లో చేర్చేలా కృషి చేసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

## నేరడ ఆంజనేయస్వామి దేవాలయంకు దూప దీప నైవేద్యం మంజూరు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం నేరడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంకు దూప దీప నైవేద్యం కోసం దేవదాయ శాఖ నుంచి మంజూరైనది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరు అయినది. స్వామి వారి పూజా కార్యక్రమాలకి ప్రతి నెల 10,000 వేలు రూపాయలు దేవదాయ శాఖ నుంచి అందనున్నాయి 60 సంవత్సరాల పురాతన ఆంజనేయస్వామి దేవాలయానికి మంజూరు చేసినందుకు బట్టి కి గ్రామ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు నేరడ గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## ఆర్. కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్



**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**

బీసీల హక్కుల కోసం నలభై ఏళ్లుగా నిరంతర పోరాటం చేస్తున్న బీసీల లెజెండ్, పెద్దలు ఆర్. కృష్ణయ్యను ఆయన నివాసంలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వల్లపు శివకుమార్, జాతీయ గౌరవ అధ్యక్షుడు రూపాని లోకనాథం, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాసు రవి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జరుపటి రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముద్దంగుల ఆంజనేయులు, గోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. తరువాత వడ్డెర విద్యార్థులు, కార్మికుల సమస్యలపై పిట్ల శ్రీధర్బృందం ఆర్. కృష్ణయ్యతో విశ్లేషణాత్మకంగా చర్చించారు. విద్యా అవకాశాల లోపం కారణంగా వడ్డెర విద్యార్థులు గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షల్లో వెనుకబడుతున్నారని, కాబట్టి మెరిట్ ఆధారంగా కాకుండా కులప్రతిపాదికన సీట్లు కేటాయించాలనే డిమాండ్ చేశారు. లేదంటే లిలిప్రతి జిల్లాలో వడ్డెర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని జాతీయ వడ్డెర సంఘం విజ్ఞప్తి చేసింది. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ వడ్డెరులు సంచార జాతికి చెందినవారే. విద్యా, ఉపాధి రంగాల్లో చాలా వెనుకబడి ఉన్నారు. మీ డిమాండ్ న్యాయసమ్మతం. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైతే పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్. కృష్ణయ్య సానుకూల స్పందనపై వడ్డెర సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్‌జిఎఫ్ఐ వాలీబాల్ టోర్నమెంట్..


**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలంలోని గిరిజన గురుకుల పాఠశాలలో బాన్సువాడ జోనల్ స్థాయి ఎస్‌జిఎఫ్ఐ వాలీబాల్ అండర్ 14, 17, బాల, బాలికల టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఈ మాధవరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీర్కూర్, నసూర్లాబాద్, బాన్సువాడ,మండలాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బాన్సువాడ జోన్ వ్యాయామ ఉపాధ్యాయులు విజయవంతం చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 13న కామారెడ్డి లో జరుగునున్న జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారు.

## బాన్సువాడలో రైతులకు అవగాహన సదస్సు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు జరిగింది. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి రైతులకు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు, పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు...

**భారీ సంఖ్యలో పాల్గొన్న స్వయంసేవకులు....**

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సంస్థ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సేవకులు పద సంచలనం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణనుండి ప్రారంభమైన పద సంచలనం బాన్సువాడ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అనంతరం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయా చితుల లక్ష్మణ్ జి ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ సంస్థ 1925లో ప్రారంభించబడి 60 కి పైగా అనుబంధ సంస్థలలో పనిచేస్తుందని గుర్తు చేశారు. ఒక గంట ఆర్ఎస్ఎస్ శాఖ ద్వారా వ్యక్తి నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఉన్నత స్థానాలు, ఉన్నత పదవులు, అధిరోహించిన వ్యక్తులను అందించిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ అని అన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 25 దేశాలలో ఆర్ఎస్ఎస్ అనుబంధ సంఘాలు పనిచేస్తున్నాయని గుర్తు చేశారు. ఆపద సమయంలో ఆదుకునే వ్యక్తులు స్వయం సేవకు లు అని అన్నారు. ఆర్ఎస్ఎస్ సంస్థ ఏ వ్యక్తికి, ఏ మతానికి, ఏ కులానికి వ్యతిరేకం కాదని, దేశానికి, ధర్మానికి వ్యతిరేకించే వ్యక్తులకు మాత్రమే వ్యతిరేకమని గుర్తు చేశారు. సోషల్ మీడియా వార్తలు వాస్తవం కాదని వాటిని స్వయం సేవకులు నమ్మవద్దన్నారు. సామాజిక పరివర్తన కొరకు ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, జల పరిరక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం,సామాజిక సమరసత, స్వదేశీ సమరసత, నాగరిక కర్తవ్య బోధన అనే ఐదు అంశాలతో ముందుకు సాగుతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ సంస్థ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయినపూర్తయిన సందర్భంగా దేశంలోని ప్రతి ఇంటికి చేరుకొని ఆర్ఎస్ఎస్ సేవలను స్వయం సేవకు లు వివరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత శ్రీ సరస్వతి శిశు మందిర్ బాన్సువాడ పాఠశాల అధ్యక్షులు నాగుల్గామ వెంకన్న గుప్తా, ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ సహ సంఘ చాలా క్కు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పాలేటి వెంకట్రావు, విశ్రాంత మండల విద్యాధికారి మాటూరి రామ్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ తోపాటు గన్వేష్ ధరించిన వెయ్యి మంది స్వయంసేవకులు, మాతాస్వాములు, హిందూ బంధువులు, ఇతరులు, పాల్గొన్నారు.



# 'అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం'

**జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు.**

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**

ఎలైట్ ప్రీమియర్ లీగ్ – సీజిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, జన్ 1 టోర్నమెంట్ ఆపరేషన్ సిందూర్ లో వీరమరణం పొందిన అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్ తెలంగాణ పోలీస్ జట్టు, టాలీవుడ్ హీరోస్ జట్టు మధ్య ఉత్కంఠభరితంగా సాగింది. రెండు జట్లు అద్భుతమైన క్రీడా ప్రదర్శన కనబరిచినా, తెలంగాణ పోలీస్ జట్టు క్రమశిక్షణతో, జట్టు సమన్వయంతో ఆడుతూ అద్భుత విజయాన్ని సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసిన సాయి లాటి కి "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" బహుమతి లభించడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సాయి లాటి ని సన్మానించి ఆయన సాధించిన విజయాన్ని అభినందించారు. సాయి లాటి మెదక్ జిల్లా నుండి ఈ పోటీలకు ఎంపికై, ఫైనల్‌లో మొదటి బహుమతి పొందడం చాలా గర్వకారణమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ క్రీడా స్ఫూర్తిని కొనసాగిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎస్పీ మాట్లాడుతూ "క్రీడలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢతతో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయి. ఇలాంటి కార్యక్రమాలు సిబ్బందికి ప్రేరణగా నిలుస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , తూప్రాన్ డి.ఎస్.పి శ్రీ నరేందర్ గౌడ్ , తూప్రాన్ సీఐ శ్రీ రంగా కృష్ణ , ఆర్ఎస్ఐ నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే... కాంగ్రెస్ ధ్యేయం..

**ఎం.ఎస్.పి పరికరాలు, పంపిణి చేసిన మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటి తుంగతుర్తి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయు ఎం.ఎస్.పి పరికరాలు, టార్పాలిన్ పంపిణి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న హాజరై ఐకెపి కేంద్రాల నిర్వహకులకు ప్యాడీ క్లీనర్ యంత్రాలు తార్పన్స్ పంపిణీ చేశారు. తుంగతుర్తి,మద్దిరాల,నూతనకల్ డైరెక్టర్లు ఐకెపి నిర్వాహకులు, పాల్గొన్నారు. ప్రతి మండలంలోనూ పలు గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా ఐకెపి కేంద్రాలను సోమవారం నుండి ప్రారంభోత్సవం చేస్తామని రైతులకు కావలసిన ప్యాడి క్లీనర్లు, మ్యాచరు వచ్చే పరికరాలు,టర్పోల్స్ ప్రభుత్వం గతం కన్నా అధిక నిధులతో రైతులకు ఫ్రీగా అందివ్వడం వారికి ఎలాంటి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులతో అగ్రికల్చర్ అధికారులతో ఐకెపి సెంటర్లలో నిర్వాహకుల పనులను పరిశీలించి రైతులకు అందుబాటులో అన్ని సౌకర్యాలు కలిగే విధంగా రైతు ప్రభుత్వంగా నిర్ణయం తీసుకొని రైతులను ఆదుకుంటామని అన్నారు. తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి రైతులకు అవగాహన కలిగే విధంగా అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్య మధు, అమృత మల్లు, బానోతు శ్రీను, సగ్గం నరసయ్య, మార్కెట్ కమిటీ సిబ్బంది రమేష్, అఖిల్, గంగరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను పరిశీలన

**భారీ బందోబస్తు నడుమ మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సంతాప సభ**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా**

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం రానున్నారు. దివంగత మాజీ మంత్రి తుంగతుర్తి, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం పాల్గొననున్నారు. తుంగతుర్తి లోని స్థానిక జాతీయ రహదారి 365 వద్ద గల స్టేడియంలో సంతాప సభ జరగనున్నది. ఈ సందర్భంగా శనివారం సూర్యాపేట ఎస్పి నరసింహ సంతాప సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ మాజీమంత్రి రామ్ రెడ్డి 11వ రోజు పురస్కరించుకొని ఆదివారం సంతాప సభ తుంగతుర్తి హెడ్ క్వార్టర్ లో నిర్వహించనున్నారని ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు ఇతర క్యాబినెట్ మినిస్టర్లు రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు రానున్నారని ఆయన తెలియజేశారు. ఈ సంతాప సభకు అభిమానులు దాదాపు 50 వేల మంది రానున్నారని అంచనా వేస్తున్నామని దానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారని ఎస్పీ తెలియజేశారు. ఈ సంతాప సభకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నాయకులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించామని తెలియజేశారు. ఆయనతోపాటు దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి నరసయ్య,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, గుడిపాటి సైదులు, పోతు భాస్కర్, డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, ఆర్డిఓ, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-10-2025)_times of varha main (13-2).qxd 10/12/2025 6:27 AM Page 4



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
12-10-2025


# సవాలుగా మారిన కేసులు.. దొంగలను పట్టిన మెదక్ పోలీసులు

## కేసు వివరాలు వెల్లడించిన మెదక్ జిల్లా ఎస్పీ




**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**

మెదక్ జిల్లా నర్సాపూర్ పరిధిలో సవాలుగా మారిన దొంగతన కేసులను పోలీసులు చేధించారు. ఈ సందర్భంగా ఎస్పీ వివరాలు వెల్లడించారు. గత 7న అర్ధరాత్రి, నర్సాపూర్ పట్టణంలోని సంగారెడ్డి రోడ్‌పై స్కూటీపై ఒంటరిగా వెళ్తున్న వ్యక్తిని ముగ్గురు యువకులు కారులో వచ్చి అడ్డగించి, అతన్ని కొట్టి 350 నగదు, పర్సు, మొబైల్ దోచుకెళ్లారు. అదే రాత్రి మెదక్ రోడ్డులో గౌర్రెల కాపరులైన ఇద్దరిని లిలిలిఫ్ట్ ఇస్తామని కారులో ఎక్కించుకొని, మార్గమధ్యంలో వారిని కొట్టి బెదిరించి రూ2,500 నగదు, మొబైళ్లులిలి లాక్కున్నారు. అంతేకాక వారి లిలిఫోన్‌పే ఖాతాల నుంచి రూ5,550లు బదిలీ చేసుకున్నారు.

### అరెస్టయిన నిందితులు

పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేసి నిందితులను జగదీర్‌గుట్టలోని ఆల్విన్ కాలనీలో పట్టుకున్నారు. నీలగిరి దశరథ్ (21) బుర్నోటి ఆగమయ్య, దన్నారం కృష్ణ (20) నిందితులు సుమిత్ వద్ద నుంచి స్విఫ్ట్ కారు (TS 07 HJ 5195) కిరాయికి తీసుకొని పాపన్నపేటకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

స్వాధీనం చేసిన వస్తువులు : స్విఫ్ట్ కారు (TS 07 HJ5195) బాధితుడి వివో మొబైల్ నిందితుల వద్ద నుంచి రెండు మొబైళ్లు (వివో, ఒప్పో) ఈ కేసు ఛేదనలో తూప్రాన్ డివిజన్ డీఎస్పీ జె. నరేందర్‌గౌడ్ పర్యవేక్షణలో లిలినర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, సీఐ ఏ. రంజిత్‌కుమార్ సిబ్బందితో కలిసి చురుగ్గా పని చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. “సాంకేతిక ఆధారాల ఆధారంగా తక్కువ సమయంలోనే కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడం పోలీసు బలగం ప్రతిభకు నిదర్శనం,” అన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



జస్టిస్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా ఐద్వా నిజామాబాద్ జిల్లా కార్యదర్శి బీ. సుజాత ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు మాట్లాడుతూ... ఈ దాడి జస్టిస్ గవాయి పై జరిగింది కాదని, మానవ హక్కులు భారత రాజ్యాంగంపై ఎందుకంటే మన భారతదేశం భారత రాజ్యాంగంపై ఆధారపడి నడుస్తుందని, భారత రాజ్యాంగానికి లోబడి న్యాయస్థానం నడుస్తుంది కాబట్టి న్యాయవ్యవస్థకే అన్యాయం జరిగితే అవమానాలు జరుగుతే ఇక మిగతా డిపార్ట్మెంట్స్ కి సామాన్య ప్రజలకి ఎలాంటి పరిస్థితి ఉంటుందో ఊహించవచ్చు అన్నారు. నిజంగా మనువాద సిద్ధాంతకర్తలకు దేవుడి పైన అంత ప్రేమ ఉంటే విష్ణుమూర్తి తలను వారే ఏర్పాటు చేసుకుని గుడిని మళ్ళీ పునర్ధించుకొని పూజించుకుంటే సరిపోయేది కదా, దేవుడికి మనిషి సహాయం చేయడం ఏంటీ...? మనిషిని దేవుడు నడిపిస్తాడు కదా... జస్టిస్ అన్న దాంట్లో తప్పేముంది... ఎందుకు అంతగా అవమానించాల్సిన పరిస్థితి ఏర్పడింది... గత 11 సంవత్సరాలుగా మానవ హక్కుల్ని కాలరాస్తూ అన్యాయాలు అవమానాలకు అడ్డగా భారతదేశం మారుతుంది అందులో ముఖ్యంగా దళితులపై దాడులు హిందూ ముస్లిం గొడవలు కుల దురాంకార హత్యలు మనువాద సిద్ధాంతాన్ని నమ్ముకున్న నాయకత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నిజంగా దేశం పైన కేంద్ర ప్రభుత్వానికి అంత ప్రేమ ఉంటే, దేశ ప్రజల మీద ముఖ్యంగా 80% ఉన్న హిందువుల మీద ప్రేమ ఉంటే నిరుద్యోగులకు ఉద్యోగం ఇయ్యండని, గుడులకు బదులుగా బడులు నిర్మించండి, మహిళలపై జరుగుతున్న హత్యలు హత్యాచారాలు దాడులు హింస అరికట్టండని, నిత్యావసర ధరలు పెట్రోల్ డీజిల్ ధరల్ని తగ్గించి నిరుపేదలకు చేతినిండా పని కల్పించండి, ఇవన్నీ ప్రజలకు అందించిన తర్వాత మీ దేశభక్తిని చాటుకోండి అని మహిళా సంఘాలు ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత,ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు గోదావరి, సునంద, నరసమ్మ, మైపాల్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి స్వరూప రాణి, అంజలి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు కవిత, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గంగాధర్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట పీహెచ్‌సీలో కలెక్టర్ తనిఖీ

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్న ఆదేశాలు

**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**

చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై ఆయన అధికారులు, సిబ్బందిని ఆరాతీశారు. ఓపి రిజిస్టర్‌ను పరిశీలించి, రోజు ఎన్ని మంది రోగులు వస్తున్నారో తెలుసుకున్నారు. మందులు అన్ని రకాలూ అందుబాటులో ఉన్నాయా అని విచారించి, అవసరమైన ఔషధాలు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యసిబ్బందికి సూచించారు. అలాగే, గత నెలలో పల్లె దవాఖాన పరిధిలో జరిగిన ప్రసవాల సంఖ్య, అవి ఏ ఆసుపత్రుల్లో జరిగాయో తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, పల్లె దవాఖాన ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి, రోగులకు ఉత్తమ వైద్యసేవలు అందించాలన్నారు. ఈ తనిఖీల్లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్చార్జిల సమావేశం

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో షేక్ పేట్ డివిజన్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఇంచార్జ్ ల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా ఉప ఎన్నికల్లో ప్రచార సరళి, భారత రాష్ట్ర సమితి పార్టీ విజయం కోసం అనుసరించాల్సిన విషయాలపై కులాంకషంగా చర్చించారు. ఈ సమావేశంలో డివిజన్ పార్టీ ఇంచార్జ్ లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, దాసోజు శ్రవణ్ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, జాజాల సురేందర్, ఇబ్రహీం, కార్తీక్ రెడ్డి, జైసింహ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఎస్జీఎఫ్ టైక్వాండో ఛాంపియన్షిప్ కు రాష్ట్ర బృందం

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్**



జాతీయస్థాయి అంతర్ పాఠశాలల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర బృందం ఖరారు అయినట్లు నిర్వహణ కార్యదర్శి నాగమణి తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి అంతర్ పాఠశాలల అండర్ 14 బాలబాలికల టైక్వాండో పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచిన వారిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వీరంతా పంజాబ్ రాష్ట్రంలోని లుధియానాలో నిర్వహించనున్న జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఎంపికైన వారిలో జూనెరియ కుల్సం (నల్గొండ), ఖతిజ ఫాతిమా (నిజామాబాద్), మహేష్ మెహరిన్, సమీక్ష (రంగారెడ్డి), టి వైష్ణవి (హైదరాబాద్), ఎం. సమన్విత (రంగారెడ్డి), ఎం మనస్విని (నిజామాబాద్), బి. హారిక (రంగారెడ్డి) వీరంతా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిజామాబాద్ జిల్లా ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగమణిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గోపిరెడ్డి, భారతి, ప్రతిభ, ఈశ్వర్, శ్రీనివాస్, గణేష్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక ఆరోగ్య తరగతులు...




**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం మెంటల్ వెల్నెస్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్, లయన్ వై. శ్రీనివాస్ రావు ముఖ్య వక్తగా హాజరై పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఒత్తిడిని ఎలా జయించాలి, ఏకాగ్రతను ఎలా పెంచుకోవాలి,తమ మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే అంశాలపై శ్రీనివాస్ రావు వివరించారు..నేటి వేగవంతమైన ప్రపంచంలో విజయానికి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో ఆయన తెలిపారు. కార్యక్రమం ముగిసిన అనంతరం, విద్యార్థులకు ఎంతో విలువైన సలహాలు అందించినందుకు గాను లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి తరపున శ్రీనివాస్ రావుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రవికుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్యక్షురాలు పుష్పలత, సెక్రటరీ మెర్సీ, కోశాధికారి శంకర్, కో-ఆర్డినేటర్ సూర్యనారాయణ, గంగారెడ్డి, కాశీనాథ్, ప్రకాష్,రాకేష్ వర్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.



# పిసిసి చీఫ్ ను కలిసిన పద్మశాలి మహిళా సంఘం ప్రతినిధులు

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

జిల్లా పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా పద్మశాలి సంఘం అధ్యక్షురాలు చాట్ల అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ప్రతినిధులు పలు సమస్యలను మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం సెంట్రల్ కమిటీ సభ్యులు దాసరి నర్సింలు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మైసల నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు గంగా ప్రసాద్, సహాయ కార్యదర్శి పద్మ సుభాష్, మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు బైస రమాదేవి, ప్రచార కార్యదర్శి గిరిజ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# సిజెఐ పై దాడి విద్వేష రాజకీయాల్లో భాగమే

## సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై కాలి బూటు విసరడం అది ముమ్మాటికి విద్వేష రాజకీయాల్లో భాగమే అని దిన్ని న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. శనివారం న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆకుల పాపయ్య మాట్లాడుతూ గతంలో తినే తిండి పై దాడి చేశారు. పేదల ఇండ్లపై బుల్డోజర్లు పంపి వాటిని కూల్చేశారు వీటిపై జస్టిస్ గవాయ్ అది సరైన పద్ధతి కాదని అన్నందుకు, వాటిని తిరస్కరించినందుకు మతం ముసుగులో విద్వేషంతో న్యాయమూర్తి పై కుల దాడి చేశారని దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కులం, మతం, దేవుడి పేరుతో రాజకీయాలు తప్ప ఒక్క ప్రభుత్వ రంగ సంస్థ స్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది లేదన్నారు. యువతను మద్యానికి, సోషల్ మీడియాకు బానిసలను చేసి ప్రశ్నించకుండా ఉద్రిక్త, విద్వేష, ఘర్షణ రాజకీయాలు తప్ప దేశ అభివృద్ధి రాజకీయాలు చేయడం లేదని విమర్శించారు. గతంలో చాలా కేసుల్లో దేవుడి గుడులపై న్యాయమూర్తులు కేసుల విచారణ సందర్భంగా ఎన్నో మాటలు, తీర్పులు ఇచ్చిన ఎవరు స్పందించలేదని కేవలం దళిత న్యాయమూర్తి కాబట్టే అసహనంతో బూటు దాడి జరిగిందని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి వ్యతిరేకత రావడంతో ప్రధాని ఖండించారని, లేదంటే మతం ముసుగులో దేవుడి పేరుతో న్యామూర్తిని కట్టడి చేయడానికి పన్నిన కుట్రలో బాగానే ఈ దాడి అన్నారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి నీలం సాయిబాబా, వనమాల సత్యం, అబ్దుల్, శివ కుమార్ పాల్గొన్నారు.

# మనోహరాబాద్ ఐటీసీ గోదాం చోరీ కేసు ఛేదన

## ఇద్దరు నిందితుల అరెస్ట్ - రూ.18 లక్షల దొంగసొత్తు స్వాధీనం

## పోలీసులను అభినందించిన ఎస్పీ

**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**

మనోహరాబాద్ ఐటీసీ గోదాంలో వరుసగా జరిగిన దొంగతనాల కేసును పోలీసులు చేధించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, రూ.18 లక్షల దొంగసొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు సిబ్బందిని అభినందించారు. ˘త సెప్టెంబర్‌లో ఐటీసీ గోదాంలో పది లక్షల విలువైన సిగరెట్ బాక్సులు దొంగతనానికి గురైన ఘటన పెద్ద చర్చనీయాంశమైంది. దర్యాప్తు సాగించిన పోలీసులు నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకొని విచారించగా, మొత్తం మూడు సార్లు దొంగతనాలకు పాల్పడ్డట్టు ఒప్పుకున్నారు.

అరెస్టయిన నిందితులు : మైదరబోయిన శ్రీకాంత్ (31), ˉట్టి మహేష్ (30) ఇద్దరూ గతంలో ఐటీసీ గోదాంలో డ్రైవర్లుగా పని చేశారు. ఆర్థిక ఇబ్బందులు, వాహన ఫైనాన్స్ బకాయిలతో తంటాలు పడుతూ దొంగతనానికి పథకం రచించారు. మొదటి సారి రూ.8.3 లక్షల సిగరెట్లు దొంగతనం, రెండోసారి రూ.15 లక్షల విలువైన సిగరెట్ బాక్సులు, రూ.10 లక్షల సిగరెట్ లోడు. దొంగిలించిన సిగరెట్లను గ్రామాల్లో దాచిపెట్టి, తర్వాత తప్పుడు వివరాలతో రిటైల్ వ్యాపారులకు అమ్మేశారు. రెండు సార్లు కలిపి రూ.18.6 లక్షలు సంపాదించి పంచుకున్నారు. శనివారం ఉదయం (11.10.2025) నిందితులు టాటా ఇంట్రా వాహనంలో (TS35TA4437) సిగరెట్ సంచులను తరలిస్తుండగా, జీడిపల్లి వద్ద మనోహరాబాద్ ఎస్ఐ బి.సుభాష్‌గౌడ్ ఆధ్వర్యంలోని పోలీసులు తనిఖీ చేశారు. వాహనంలో 8,500 సిగరెట్ ప్యాకెట్లు (అమెరికన్ క్లబ్, గోల్డ్ ఫ్లేక్ బ్రాండ్లు) ఉండగా, ఇన్వాయిస్ అడగగానే సరైన సమాధానం చెప్పకపోవడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో మూడు దొంగతనాలే తామేనని ఒప్పుకున్నారు. ఈ కేసు ఛేదనలో తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్‌గౌడ్ పర్యవేక్షణలో సీఐ రంగకృష్ణ, ఎస్ఐ బి.సుభాష్‌గౌడ్, సిబ్బంది గోవర్ధన్‌రావు, రాధాకృష్ణ, బిక్షపతి, నరేందర్‌గౌడ్, సురేశ్‌లు శ్రమించి నిందితులను పట్టుకొని దొంగసొత్తును తిరిగి స్వాధీనం చేసుకున్నారు. “వరుసగా జరుగుతున్న దొంగతనాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు చురుకుగా వ్యవహరించి కేసును ఛేదించారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
12-10-2025


## "షరీఫా హనీఫ్‌కు ప్రపంచ రికార్డు పత్రం"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మనోజాగృతి సంస్థ ఆధ్వర్యంలో యూనిసెంట్ స్కూల్, హైదరాబాద్ లో లార్జెస్ట్ మాస్ సైకాలజికల్ ఫస్ట్ ఎయిడ్ సెషన్ ప్రపంచ రికార్డు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ రికార్డు పత్రాన్ని ప్రపంచ రికార్డు యూనియన్ అధికారిని షరీఫా హనీఫ్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో జెసిఐ ఇందూర్ పాస్ట్ ప్రెసిడెంట్, విష్వతేజాస్ ట్రైనింగ్స్ అండ్ కౌన్సిలింగ్ సర్వీసెస్ స్థాపకులు శ్రీహరి, సభ్యురాలు తేజస్వి, పాల్గొన్నారు. ఇంతకుముందు మనోజాగృతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో శ్రీహరి పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారు. మనోజాగృతి స్థాపకురాలు డాక్టర్ గీతా చల్ల, ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీహరి, తేజస్వి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, ప్రజల్లో సానుకూల ఆలోచనలను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజరి కాన్సిలర్స్, పీర్ కాన్సిలర్స్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జిల్లా అధ్యక్షుల నియామకం ఏఐసీసీ ప్రక్రియ ప్రారంభం..

**అభ్యర్థుల సీనియారిటీ, సిన్సియారిటీ నిజాయితీ మేరకు ఎంపిక..**

**అంజలి నింబాల్కర్**

**హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్రంలో జిల్లా అధ్యక్షులు నియామకం కోసం ఏఐసీసీ ప్రక్రియ ప్రారంభించింది. ఈ మేరకు పార్టీ అధినాయకత్వం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా అంజలి నింబాల్కర్ ను నియమించింది. అంజలి అధ్యక్షతన శనివారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఆశావహుల నుంచి అంజలి దరఖాస్తులను స్వీకరించారు.దరఖాస్తుల పరిశీలన అనంతరం అభ్యర్థుల సీనియారిటీ, సిన్సియారిటీ నిజాయితీ మేరకు అర్హులైన వారిని జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు .జిల్లా నాయకులతోను ఆమె ముఖాముఖి సమావేశం నిర్వహించారు.

## పటాన్చెరులో 'VJ లీగల్ అసోసియేట్స్' కార్యాలయ ప్రారంభం

**సామాన్యులకు న్యాయసేవలు అందేలా కృషి చేయాలి : మాదిరి పృథ్వీరాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త- పటాన్చెరు ప్రతినిధి

పటాన్చెరులో అడ్వకేట్ విజయ్ భాస్కర్ స్థాపించిన 'VJ లీగల్ అసోసియేట్స్' నూతన కార్యాలయాన్ని బీఆర్ఎస్ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయసేవలను సామాన్య ప్రజలకు సులభంగా, పారదర్శకంగా అందించే లక్ష్యంతో అడ్వకేట్ విజయ్ భాస్కర్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. న్యాయరంగంలో మరింత సేవాభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు, బీఎస్పీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్‌లో మహిళ మిస్సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



రెంజల్ మండల కేంద్రానికి చెందిన అంగపట్నం సావిత్రి (59) అనే మహిళ అదృశ్యం అయినట్లు రెంజల్ ఎస్సై చంద్రమోహన్ తెలిపారు..గత నెల సెప్టెంబర్ 16న ఇంట్లో నుండి వెళ్లిన ఆమె, ఇప్పటివరకు తిరిగి రాలేదు.ఈ మేరకు సావిత్రి భర్త అంగపట్నం గంగాధర్ రెంజల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, రెంజల్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.సావిత్రి గురించి ఏమైనా సమాచారం తెలిస్తే వెంటనే రెంజల్ పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు.

## బీడీ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**బహిరంగ సభలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్**

**బహుళజన బీడీ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహాసభల సందర్భంగా భారీ ర్యాలి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీడీ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట అన్నారు. బహుళజన బీడీ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహాసభలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో ప్రారంభించిన బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో 8 లక్షల మంది బీడీ కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల బహుజన శ్రామిక వర్గం అనేక త్యాగాల పునాదులపై నిర్మితమైన కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో నలుగురు పార్లమెంట్ సభ్యులున్న బిజెపి ఎంపిలు ఏనాడు బీడీ కార్మికుల సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావించిన పరిస్థితి లేదన్నారు. బహుజన యుద్ధ నౌక ఏపురి సోమన్న బహుజన కళాకారుల బృందం చే విప్లవ పాటలు కార్మికులను ఉత్తేజపరిచారు. బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో 124 సంవత్సరాల క్రితం ఏర్పడిన బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు కనీస అవసరాలు తీర్చుకోవడానికి అనేక ఆర్థిక ఇబ్బందులతో అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. బీడీ కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్న బీడీ యాజమాన్యాలు మాత్రం లక్షల కోట్ల రూపాయలు సంపాదించి సర్వసంపదలను అనుభవిస్తుంటే కార్మికులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, బియ్యం కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా కవి రచయిత్రి జూపాక సుభద్ర మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో లక్షలాది మంది బహుజన శ్రామిక మహిళాలోకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనిచ్చి ఆదుకోవడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రజా కవి రచయిత జయ రాజ్ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా కోసం బహుళజన బీడీ కార్మిక సంఘం ఉద్యమించడాన్ని అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్క్సిజం అంబేద్కరిజం ఆలోచన విధానంతో పని చేస్తున్న బహుళజన బీడీ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత, తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. ఎల్లయ్య, బి. జగదీష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీహరి, రాజు, సుజాత, సిరిసిల్ల, రాజు, రవి, నర్సిములు, గంగామణీ, పోశని, అరుణ, స్వప్న, బీడీ టేకెదర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, శ్రీనివాస్, మరుతి, ప్రభాకర్, బిడియస్ఎఫ్ రాష్ట్ర నాయకులు, వడ్ల సాయి కృష్ణ, అనంద్, ప్రవిణ్, సంజయ్, ప్రసాద్, రవీందర్ రెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, కరీంనగర్, నిర్మల్, జగిత్యాల, ఆదిలాబాద్, తదితర జిల్లా నుంచి బారీ, కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా బహుళజన బీడీ కార్మిక సంఘం నాయకత్వం పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండాలి...**

**మాజీ ఎమ్మెల్యే షకీల్...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే షకీల్ అమేర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆచన్ పల్లి లో గల ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో నెరవేరని హామీలతో అధికారం చేపట్టిందన్నారు. పంచాయతీల అభివృద్ధికి మాజీ సర్పంచ్ లు తమ సొంత నిధులు కార్చుచేశారని ,వారి వభాధలు చెప్పుకోలేనివని అన్నారు. వెంటనే వారి బకాయి బిల్లులు చెల్లించి ఆదుకోవాలన్నారు. డబుల్ బెడ్రూం బిల్లులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, ఆటో లకు ఇస్తానన్న 12000రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బోధన్ నియోజకవర్గంలో ఇసుక మాఫియా రెచ్చిపోతుందని మండిపడ్డారు. ద్వితీయ శ్రేణి నాయకుల వ్యవహార శైలిపై ఎమ్మెల్యే దృష్టి సారించాలన్నారు. మున్సిపల్ సిబ్బంది పనితీరు మెరుగుపర్చుకోవాలన్నారు. ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అధ్వాన్యంగా తయారైందని సరైన వైద్యులు లేక రోగులు అవస్థలకు గురి కావాల్సి వస్తుందని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బోధన్ లో కార్యాలయం అందుబాటులో ఉంచాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు ఇస్తానన్న తులం బంగారం, విద్యార్థులకు ఇస్తానన్న స్కూటీ వాహనాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థ తీరు భాధాకరమన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం పట్ల మండిపడ్డారు. నియోజకవర్గంలో మొత్తం 2000కేసులు చేశారని ఆరోపించారు. వరద ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను గుర్తించి పారదర్శకంగా నష్ట పరిహారం చెల్లించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బాకీ కార్డుల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## 'అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్'

**ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగితే ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తాం**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి కేరాఫ్ అడ్రస్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆరోపించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి పనులు ఎక్కడా కనిపించడం లేదని, అవినీతి మాత్రమే విస్తరిస్తోందని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి దృష్టికి పలు సార్లు అంశాలు తీసుకువెళ్లినా, ప్రభుత్వం వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన తెలిపారు. ముఖ్యంగా బీజేపీ ఎమ్మెల్యేల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై వివక్ష కొనసాగితే ఇక మేము మౌనంగా ఉండమని, రోడ్లపైకి వచ్చి ప్రజలతో కలిసి నిరసన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇటీవల జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి నిధుల మంజూరు కోరుతూ వినతి పత్రం అందజేశామని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగితే ఇక ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఆయన రైతు సమస్యలపై ఆగ్రహం చేస్తూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ఇటీవల వరదల వల్ల పంటలు నాశనం అయినా ప్రభుత్వం ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ రైతు పక్ష పార్టీ కాదు ; రైతు బక్ష పార్టీ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ గృహనిర్మాణం, మౌలిక వసతులపై డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించాలని, గత 12 సంవత్సరాలుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. నిజామాబాద్ బస్టాండ్ శిథిలావస్థలో ఉందని, ప్రజలకు అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త బస్టాండ్ నిర్మాణం తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మారై యంత్రం, డాక్టర్ల కొరత నివారణ, అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర నిధుల దుర్వినియోగంపై వ్యాఖ్యలు చేశారు. ఆర్‌ఓబీ పనులకు కేంద్రం నిధులు కేటాయించినప్పటికీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయకుండా పనులను నిలిపివేయడం వారి చేతకానితనానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు న్యాలం రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, నాగరాజు, తారక్ వేణు, భూపతి, బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్స్ మాస్టర్ శంకర్, సాయివర్ధన్, బట్టు రాఘవేందర్, నిచ్చేంగ్ లతా కృష్ణ, పుట్ట వీరేందర్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్, కాకతీయ, అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రాజేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఫీజుల కోసం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఎస్సార్, కాకతీయ, అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో డీఈఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ధనార్జనే ధ్యేయంగా ఎస్ ఆర్, కాకతీయ, అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలు పనిచేస్తున్నాయని, దసరా సెలవుల అనంతరం విద్యార్థులు కళాశాలలకు వస్తే ఫీజులు కట్టలేదని విద్యార్థులను రాత్రి వరకు అమ్మాయిలని చూడకుండా బయట నిల్చో పెట్టీ మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, యాజమాన్యాల ఒత్తిడితో హాస్టల్స్ లో ఉన్న విద్యార్థులు బిక్కు బిక్కు భయపడుతూ గడుపుతున్నారని, అనుమతులు లేకుండా ప్రతి ఏటా బ్రాంచ్ లను విస్తరించుకొని విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, అనుమతులు లేని ఈ కళాశాలలను సీజ్ చేయాలని, యాజమాన్యాలపైన కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు దేవిక, నిఖిల్, మనోజ్, సాయికిరణ్, ప్రసాద్, రతన్, సంతోష్, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుమారుడికి ఎంబీబీఎస్ లో 829 ర్యాంక్

**అభినంధించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కానిస్టేబుల్ కుమారుడు ఛత్రపతి శివాజీకి ఎంబీబీఎస్ లో 829 ర్యాంక్ సాధించారు. నగరంలోని నాందేవ్ వాడ కు చెందిన ట్రాన్స్ కో విజిలెన్స్ కానిస్టేబుల్ సతీష్, మమత దంపతుల కుమారుడు ఛత్రపతి శివాజీ ఎం బీబీ ఎస్ లో 829 ర్యాంక్ సాధించి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం ఎం బీ బీ ఎస్ సీటు సాధించిన విద్యార్థిని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు. ఛత్రపతి శివాజీ ఎం బీ బీ ఎస్ లో సీటు సాధించడం పట్ల బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు



TIMES OF VARTHA (12-10-2025)_times of varha main (13-2).qxd 10/12/2025 6:27 AM Page 6

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# 16న రాష్ట్ర క్యాబినెట్



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
రాష్ట్రమంత్రివర్గ సమావేశం ఈనెల 16న జరగనుంది. దీనికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. ఈ భేటీలో రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులు, బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై డైలమా నెలకొనడంతో ఈ క్యాబినెట్ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రివర్గ సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే విషయమై రాజకీయవర్గాల్లో చర్చోపచర్చలు జరుగుతున్నాయి. తాజాగా జీవో తొమ్మిదిపై హైకోర్టు స్టే విధించడంతో ఈ చర్చకు ఆస్కారం కలిగిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై సీబీఐ విచారణ చేయాలని గతంలోనే మంత్రివర్గం తీర్మానం చేసింది. ఈమేరకు సీబీఐకి లేఖ రాసింది. అయితే ఇంకా ఈ అంశంపై సీబీఐ నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. కాగా హైకోర్టులో దీనిపై విచారణ జరుగుతున్నది. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశానికి ముగింపును ఇచ్చే విషయమై ఈ సమావేశంలో తీవ్ర చర్చ జరిగే అవకాశం లేకపోలేదు. ఇకపోతే ఇప్పుడు రాష్ట్రంలో బర్నింగ్ టాపిక్ స్థానిక సంస్థల ఎన్నికల జీవో తొమ్మిదిపై స్టే వచ్చిన నేపథ్యంలో రాజకీయ దుమారం రేగింది. పంచాయతీరాజ్ ఎన్నికలు దాదాపు నెలరోజులపాటు వాయిదా పడ్డాయి. అనంతర పరిస్థితి ఏంటనే అగమ్యగోచరంగా ఉంది. ఈ ఎన్నికలు వాయిదా పడటంతో రాష్ట్ర ప్రభుత్వం విమర్శలపాలైంది. సీఎం రేవంత్‌కు ప్రతిష్టాత్మకంగా తయారైంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి చట్టబద్ధత లేకుండానే జీవో ఇవ్వడం ద్వారా ఎన్నికలకు ఎలా వెళతారని హైకోర్టు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చివరకు స్టే ఇవ్వడంతో ఎన్నికలకు ఫుల్‌స్టాప్ పడింది. అలాగే పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించుకోవచ్చనే అభిప్రాయమూ వ్యక్తం చేసింది. దీనిపై క్యాబినెట్‌లో పూర్తిస్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఘనంగా అఖిల్ యాదవ్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణా రావు...

**టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం యువ నాయకుడు అఖిల్ యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీకి , ప్రజలకు నీ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముమ్ముందు ఉన్నత పదవులను పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో చైతన్య యాదవ్, సంతోష్ యాదవ్, ఊడిగి మహేష్, బీమ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ, కళ్యాణ్ నగర్ అసోసియేషన్ సభ్యులతో సమీక్ష..

### మాగంటి సునీతా గోపీనాథ్ గెలిపు కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

### కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ లో ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రచార నిమిత్తం కేపిహెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కళ్యాణ్ నగర్ లోని అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ నివాసం వద్ద కేపిహెచ్ బి డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ చౌదరి, తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో కలిసి కళ్యాణ్ నగర్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించ తలపెట్టిన ఇంటింటి ప్రచార నిమిత్తం బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో కార్యాచరణ రూపొందించడం జరిగింది.. అలాగే మాగంటి సునీత గోపీనాథ్ ను అఖండ మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో సంజీవ్,ఉమామహేశ్వరరావు, ప్రహ్లాద్, నరసింహారావు, రాజు, రవి, నాగదేవి, అరుణకుమారి, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు..



## అంబేద్కర్ నగర్ బస్తీ అభివృద్ధికి శేరి రాజీవ్ రెడ్డి ఫౌండేషన్ అండ

### మూసాపేటలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి పర్యటన, పలు అభివృద్ధి పనులకు హామీ..

**టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్‌పల్లి:**



కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి శనివారం మూసాపేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో పర్యటించారు. బస్తీ వాసుల ఆహ్వానం మేరకు ఇక్కడ పర్యటించిన ఆయన, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి, బస్తీలో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను, నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ మరమ్మతులు చేయించి, పెయింటింగ్ వేయించాలని, అలాగే బస్తీ యువత కోసం జిమ్ సామాగ్రిని ఏర్పాటు చేయించాలని అక్కడికక్కడే తన సిబ్బందిని పురమాయించారు. ఈ అభివృద్ధి పనులన్నింటినీ తన తాత పేరిట స్థాపించిన శేరి రాజీవ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్టు శేరి సతీష్ రెడ్డి ప్రకటించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన బస్తీ ప్రజలకు భరోసా ఇచ్చారు. శేరి సతీష్ రెడ్డి ఈ నిర్ణయంతో అంబేద్కర్ నగర్ బస్తీ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు బస్తీ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు మేకల మైకల్, మూసాపేట్ సీనియర్ నాయకుడు మహమ్మద్ జున్ను పాషా, లాయర్ రఘుపతి రెడ్డి, అశోక్ ముదిరాజ్, కిట్టు, జెర్రిపాటి రాజు, అల్లాపూర్ మొయిజ్, గుడ్ సెట్ రోడ్ సతీష్, కే.నర్సింగ్ రావు, కే.నిఖిల్, బి.శివ, పెరుమాండ్ల టీంకు, జె.సాయి, కే.సాయి బి.నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుంది

**టైమ్స్ ఆఫ్ వార్త–కూకట్‌పల్లి**

బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రమేనని, బీసీల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటు స్పష్టమని కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ చౌదరి తెలిపారు. కూకట్‌పల్లిలో మీడియాతో మాట్లాడిన ఆయన "బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు వేరు కాదు, ఒక్కటే. బీసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుపడేందుకే ఈ రెండు పార్టీలు కలిసి కుట్రలు పన్నుతున్నాయి. కొంతమంది బీసీ కుల సంఘాల నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం ఆ పార్టీలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. వారి రాజకీయ ఆటలో బీసీలు మోసపోవద్దు" అని పిలుపునిచ్చారు. "బీసీలకు సరైన రిజర్వేషన్లు సాధించాలంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం అత్యంత కీలకం. రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే బీసీ సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది" అని గాదె శివ చౌదరి స్పష్టం చేశారు.

## వికలాంగుల ఆశాజ్యోతి ముత్తినేని వీరన్న..



### అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న రాష్ట్ర వికలాంగులకు ఆశాజ్యోతి అని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మురహరి అన్నారు. ముత్తినేని వీరన్న పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో మోమిన్ పెట్ మండలం, ఎన్కతల గ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ వికలాంగులకు అనేక సంవత్సరాలుగా అపరిష్కృత సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. వాటన్నింటినీ ఇప్పటికే ముత్తినేని వీరన్న దృష్టికి తీసుకెళ్లామని, పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించారన్నారు. సమస్యలను సావధానంగా వినడమే కాకుండా, పరిష్కారం కోసం కృషి చేస్తున్న వీరన్న భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. వికలాంగులు ఐక్యమత్యంతో ఎప్పటికప్పుడు సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనిస్తూ సముచిత స్థానం కల్పించడంతోపాటు వారి సంక్షేమం కోసం సమగ్రమైన విధివిధానాలు రూపకల్పన చేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్కతల గ్రామ కార్యదర్శి పోతురాజు బిచ్చయ్య, కార్యనిర్వాక కార్యదర్శి కోళ్ళ రంగా రెడ్డి, నాయకులు బోయ వెంకటయ్య, చిన్న జగన్, ప్యాట కిష్టయ్య, మన్నె శ్రీనివాస్, బోయిని నర్సింలు, బోయ లక్ష్మయ్య, మంగలి అనంతమ్మ, ఎర్ర అంజయ్య, మునగాల సంగయ్య, బొడ్డు పాపమ్మ, మోకిల స్వరూప, బొడ్డు ఈశ్వరమ్మ, చెర్ల అంజమ్మ తదితరులున్నారు.

## రాందేవ్ హాస్పిటల్‌లో మోనోపాజ్ అవగాహన కార్యక్రమం..

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి రంగారావు..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**




నేషనల్ బెనిఫిట్స్ సంస్థ ఆధ్వర్యంలో, సిఎస్ఆర్ నిధులతో రాందేవ్ హాస్పిటల్స్ లో జరిగిన మోనోపాజ్ అవగాహన కార్యక్రమం లో రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు, డైరెక్టర్ డాక్టర్ కరుణాకర్, గైనకాలజిస్ట్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఛాయా, నేషనల్ బెనిఫిట్స్ సంస్థ విజయ, డాక్టర్ లక్ష్మీ, రాజేంద్రప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ రోజాదేవి రంగారావు మాట్లాడుతూ మహిళల్లో మోనోపాజ్ దశలో కలిగే శారీరక, మానసిక మార్పులపై మహిళల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని, మహిళలు ఈ దశలో ఎదుర్కొనే మార్పులను అర్థం చేసుకొని సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మహిళలకు గైనకాలజీ సంబంధిత పరీక్షలు, మమోగ్రామ్ టెస్టులు కూడా నిర్వహించారు. రాందేవ్ హాస్పిటల్స్ వైద్యులు, నిపుణులు మోనోపాజ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, జీవనశైలిలో చేయవలసిన మార్పుల గురించి మహిళలకు వివరించారు.

## నాణ్యమైన విద్యను అందించడమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)..

త్వరలోనే అందరికీ సోలార్ లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తి కోయ హాబిటేషన్లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జలగలంచ ప్రాంతం రహదారికి పక్కనే ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ పాఠశాలల ఏర్పాటులో సహకరించిన జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం గుత్తి కోయ చిన్నారులతో మంత్రి ముచ్చటించడంతో చిన్నారుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

- బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని

**హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్ల అంశంలో అసుల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీ డియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీబిల్లుకుమేంమద్దతిచ్చాం..కేసులోకూడాఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50శాతందాటొద్దని తీర్పు ఉంది. 9వషెడ్యూల్‌లో పెట్టడం ద్వారాతమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలుచేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకా శం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపాపైనే ఉందన్నారు. కానీ డొంక తిరుగుడు రాజకీయా లతోప్రజలను పార్టీ నేతలు గందర గోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి.అన్ని పార్టీల నేతలను ఢిల్లీకి తీసుకె ళ్లా ల్సినబాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీల తో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాల న్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్లవిషయంలో దేశవ్యాప్తం గాముందడుగు పడుతుందని సాంబశివరావు అన్నారు. అలా గేబిజెపి నయవంతచకరాజకీయాలనుఎండగట్టాల్సి ఉందన్నారు.

TIMES OF VARTHA (12-10-2025)_times of varha main (13-2).qxd 10/12/2025 6:27 AM Page 7



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# దేశంలోని న్యాయవ్యవస్థ ప్రతి పౌరుడికి సమానం..

- ప్రజల నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత న్యాయమూర్తులది
- న్యాయవ్యవస్థను బలోపేతం చేయడానికి అన్ని విభాగాలు ప్రజల ఆకాంక్షల మేరకు కృషి చేయాలి
- రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాల కనుగుడంగా బాధ్యతలను నిర్వహించడం మన లక్ష్యం.?
- తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ పిలుపు









టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

న్యాయమూర్తులు స్వతంత్రంగా వ్యవహరించకుండా దేశాన్ని, న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడానికి న్యాయస్థానాలకు చెందిన అన్ని విభాగాల అధికారులు ప్రజల ఆకాంక్షల మేరకు కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రాయగిరి శివారులో నిర్మించు తలపెట్టిన యాదాద్రి జిల్లా న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని ఆయన శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ కు పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. రాజ్యాంగం నిర్దేశించిన న్యాయవ్యవస్థ దేశంలోని ప్రతి పౌరుడికి సమానమని, వారి నమ్మకాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత, బాధ్యత న్యాయవ్యవస్థపై ఉందని చీఫ్ జస్టిస్ ఒక్కణ్ణించి వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలను అందించేందుకు జిల్లా న్యాయ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని చీఫ్ జస్టిస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా బాధ్యతలను నిర్వహిం చడంమన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ తెలిపారు. న్యాయమూర్తులు స్వతంత్రంగా వ్యవహరించ కుండా దేశంలోని న్యాయ వ్యవస్తను బలోపేతం చేసేందుకు న్యాయవ్యవస్థకు చెందిన అన్ని విభాగాల వారు ప్రజల ఆకాంక్షలను పూర్తి చేయడానికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దేశ రక్షణ కోసం మన సాయుధ దళాలు చేస్తున్న త్యాగం కృషిని చూసి నేను ఆకర్షితుడ య్యానని, అందుకోసం మన న్యాయవ్యవస్థపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవలందిస్తే న్యాయవ్యవస్థ దేశంలో పటిష్టంగా ఉండటమే కాకుండా పురోగమిస్తుందని చీఫ్ జస్టిస్ వివరించారు. నేడు న్యాయ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు న్యాయాధీశులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చీఫ్ జస్టిస్ వివరించారు. అంతేగాక దేశ ప్రజల సమానత్వం, స్వేచ్ఛ, గొప్పదనం, గౌరవం, వారి ప్రాథమిక హక్కులు భారత రాజ్యాంగంలో ఒక ముఖ్యమైన భాగమని, వ్యక్తిగత మౌలిక స్వాతంత్రానికి కాపాడాల్సిన బాధ్యత న్యాయవ్యస్తపై ఉందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ తెలిపారు. అందుకోసం దేశం లోని ప్రతి పౌరుడి ప్రాథమిక స్వేచ్ఛ, సమానత్వానికి కాపాడం న్యాయవ్యవస్థ లక్ష్యమని చీఫ్ జస్టిస్ హితావు పలికారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పాల్గొనడానికి ముందు గౌరవ చీఫ్ జస్టిస్ తో పాటు, గౌరవ హైకోర్టు జస్టిస్, అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ ఫర్ యాదాద్రి భువనగిరి జిల్లా కె శరత్, గౌరవ హైకోర్టు జస్టిస్ కే లక్ష్మణ్, గౌరవ హైకోర్టు జస్టిస్ సుజనా కళాశికం, గౌరవ హైకోర్టు జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి లతో పాటు జిల్లా జడ్జిలు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ కు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పుష్పగుచ్చాలిచ్చి స్వాగతం పలికారు. ఆలయ ఈవో రవి కుమారులు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో వారిని ఆశీర్వదించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలను అందించేందుకు జిల్లా న్యాయ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని చీఫ్ జస్టిస్ తెలిపారు. రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాల కనుగుణంగా బాధ్యతలను నిర్వహించడం న్యాయమూర్తుల లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గౌరవ తెలిపారు. ఫోక్స్, ఫ్యామిలీ కోట్లను కలుపుకొని 10o2 కోర్టులతో భువనగిరి హైదరాబాద్కు దగ్గరలో ఉండటంతో కోర్టులపై భారం అధికంగా ఉంటుందని, దీనికై సాంకేతికంగా ఇతర వనరుల తరంగా ఎంతో ప్రాముఖ్యత అవసరం ఉంటుందని దీనిపై త్వరతగతిన భవననిర్మాణం పూర్తి చేయాలని ఆయన కోరారు. యాదగిరిగుట్టలో శనివారం మంచిర్యాల జిల్లా కోర్టు శంకుస్థాపన కూడా చీఫ్ జస్టిస్ పర్చువల్ విధానంతో ప్రారంభించారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు హైకోర్టు న్యాయదీక్షలు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తి ఏ జయరాజు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి ముక్తిదా, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవి లత, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జ ఎన్ శ్యాంసుందర్, రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ సబిత, కనిగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ స్వాతి, రామన్నపేట ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ సరిత, చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జ మహతి వైష్ణవి, ఆలేరు జూనియర్ సివిల్ జార్జ అజయ్ కుమార్, డిప్యూటీ పోలీస్ కమిషనర్ ఆకాంక్ష యాదవ్, కనిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. వెంకటయ్య గౌడ్, కార్యదర్శి బల్లెపల్లి కుమార్ యాదాద్రి జిల్లాలోని రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరు, భువనగిరి న్యాయవాదుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు హైకోర్టు చీఫ్ జస్టిస్ తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు జస్టిస్ లకు సన్మానించి మేమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ భువనగిరి బార్ కౌన్సిల్ అధ్యక్షులు నాగారం అంజయ్య చీఫ్ జస్టిస్ కు మేమంటే తో పాటు భువనగిరి చరిత్ర సంపుటికను అందజేశారు. ప్రస్తుతం ప్రభుత్వం కేటాయించిన అది ఎకరాలకు అదనంగా మరో 5 ఎకరాల భూమిని కేటాయించే విధంగా ప్రభుత్వంతో కోరాలని నాగారం అంజయ్య విన్నవించారు.

## 14న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు

బీసీ రిజర్వేషన్ అంశంలో హైకోర్టు స్టే ఇవ్వడంపై 14న రాష్ట్ర బంద్ కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ములుగు జిల్లాలో సంపూర్ణ మద్దతు తెలుపాలని ములుగు జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మల్లంపల్లి మండల అధ్యక్షుడు జింక వేణు అధ్యక్ష తన ఏర్పాటు చేసిన సమావేశంలో ములుగు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై హైకోర్టు స్టే ఇవ్వడానికి యావత్ బీసీ సమా జం పూర్తిగా ఖండిస్తుందన్నారు. రిజర్వేషన్ల అంశంలో స్టే ఇవ్వడంపై నిరసనకు దిగాలని పిలుపునిచ్చారు. 14న రాష్ట్రవ్యాప్తంగా బంద్ పాటించాలన్నారు. కోర్టులు వ్యవస్థలు మిగతా వారంతా బీసీలకు వ్యతిరేకంగా ఉన్నారని రాజకీయ పార్టీలు , కుల సంఘాలు, ప్రజా సంఘాల మద్దతు తీసుకొని బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలోనే నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం మొదటిసారి రిజర్వేషన్ల చరిత్రలో ఇది మరువలేనిది అన్నారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కున్నారు. కొట్లాడి సాధించుకున్న రిజర్వేషన్లను కాల రాశారు. ఇక ఉపేక్షించేది లేదు. పోరాటానికి సిద్ధం కావాలని రిజర్వేషన్లు సాధించుకునేంతవరకు వెనకడుగు వేసేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం , పల్లెబోయిన సంతోష్, మురారి విజయ్, గంధం కార్తీక్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన మాజీ డిజిపి

### శాలువాతో సన్మానించిన ఎస్సై చల్ల రాజు



టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు

ప్రపంచ ప్రఖ్యాతి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ను ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ జె. వి. రాములు శనివారం సందర్శించారు. ఆలయ పూజారులు సిబ్బంది ఆయనను సాధారంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ డిజిపిని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు శాలువాతో సత్కరించారు.

## ఇంజనీరింగ్ కాలేజీలో భారీ చోరీ

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఓ ఇం జినీరింగ్ కాలేజీలో భారీ చోరీ జరిగింది. అబ్దుల్లాపూర్‌మెట్ పరి ధిలోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కాలేజీలో దుండగులు రూ.కోటి ఎత్తుకెళ్లారు. గుర్తించిన కాలేజీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. కాలేజీని పరిశీలించారు. కళాశాల పరిసరాల్లో సీసీ కెమెరా పుటేజీని పరిశీలిస్తున్నారు. ఈ ఘనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెరువులో దూకి బిజెపి కార్యకర్త ఆత్మహత్య

**యాదాద్రి :** యాదాద్రి జిల్లాలో ఓ బీజేపీ కార్యకర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీబీనగర్ పెద్ద చెరువులో దూకి ఉప్పల్ కు చెందిన బీజేపీ కార్యకర్త రెవల్లి రాజు ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఈ ఆత్మహత్యకు గల కారణం అతను తన తల్లిని కొట్టడమే. కుటుంబంలో తలెత్తిన వివాదం కారణంగా రాజు తల్లిపై భౌతిక దాడికి పాల్ప డ్డాడు. తన తల్లి కొట్టొద్దని వేడుకున్నా సరే విచక్షణ కోల్పోయి తల్లిని చెంప మీద కొట్టాడు. కాలితో తన్నాడు. అయితే ఈ సమయంలో అక్కడున్న వారు వారిస్తున్నా రాజు మాత్రం పట్టించుకోలేదు. ఈ తతాంగాన్నంతా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో క్షణాల్లోనే వైరల్ గా మారింది. వీడియో వైరల్ కావడంతో తన పరువు పోయిందని.. తాను నలుగురిలో తల ఎత్తుకుని తిరగలేనంటూ మనోవేదనకు గురయ్యాడు. సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు బీజేపీ కార్యకర్త రాజు. ఆయన మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని భువనగిరి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్లో మృతుడి భార్య మహిమ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో గంజాయి సాగు.. గిరిజన రైతు అరెస్ట్

**కుమ్రం భీం ఆసిఫాబాద్** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గంజాయి సాగు కలకలం సృష్టించింది. తిర్యాణి మండలం కొద్దుగూడ గ్రామంలో గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో పక్కా ప్రణాళికతో శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు.అత్రం పాపరావు అనే గిరిజన రైతు తన పంట పొలంలో గంజాయి సాగు చేస్తున్నట్లు తెలియడంతో నేరుగా పోలీసులు అక్కడికి వెళ్లారు. కంది పంటలో కలిపి గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు పోలీసులు గుర్తించారు. రూ. లక్ష విలువ చేసే పది గంజాయి మొక్కలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

- డ్రగ్స్‌ముఠా నుంచి 3కోట్ల హవాలా డబ్బు పట్టివేత

**హైదరాబాద్:** రాష్ట్రంలో డ్రగ్స్‌ను కట్టడి చేసేం దుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పా టు చేసిన ఈగల్ టీమ్ మరో ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. నైజీరియా డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్‌ను ఛేదించింది. డ్రగ్స్ దందాకు సం బంధించి రూ.3 కోట్ల హవాలా డబ్బును ముంబయిలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ముఠాల డబ్బు బదిలీ చేస్తున్న దగ్గారం ప్రజాపతి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 25 మం దిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నకిలీ పాస్‌పోర్టులతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్ మనీ లాండరింగ్ చేస్తున్న కింగ్‌పిన్ దర్గారం ప్రజాపతిని ఈగల్ పోలీసు లు అరెస్ట్ చేశారు. ముంబైలో రూ.3 కోట్ల హవాలా డబ్బును ఈగల్ బృందం స్వాధీనం చేసుకుంది. నైజీరియా డ్రగ్ క్యారంటెల్‌కు డబ్బు సరఫరా చేసిన నెట్వర్క్‌ని పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. నకిలీ పాస్‌పోర్టులతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు ఈగల్ పోలీసులు గుర్తించారు.

## బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

- 5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు
- భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా

**హైదరాబాద్,అక్టోబర్10 :** హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగి ంచింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మి ంచాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యా దు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్ర మంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల



చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉ దయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది

## ఎసిబి దూకుడుతో ఉద్యోగుల పరేషాన్

- వలలో చిక్కిన లాలాగూడ విద్యుత్ అధికారి
- 15వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

**హైదరాబాద్:** తెలంగాణలో ఏసీబీ అధికారులు దూకుడు పెంచారు. అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటున్నారు. తాజాగా శుక్రవారం హైదరాబాద్ లాలాగూడ సబ్‌డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ భూమిరెడ్డి సుధాకర్ రెడ్డిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రూ.15 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ సిటీ రేంజ్ యూనిట్-2 అధికారుల చేతిలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబట్టారు. సింగిల్ ఫేజ్ మీటర్ నుంచి త్రీ ఫేజ్ మీటర్ అప్‌గ్రేడ్ కోసం ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేశాడు సుధాకర్ రెడ్డి. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. పక్కా ప్లాన్ ప్రకారం.. ఫిర్యాదు దారు నుంచి లంచం స్వీకరించిన వెంటనే ఏసీబీ అధికారులు నగదు స్వాధీనం చేసుకున్నారు. భూమిరెడ్డి సుధాకర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అలాగే శుక్రవారం ఉదయం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్‌లో ఇందిరమ్మ బిల్లు శాంక్షన్ కోసం పంచాయతీ సెక్రటరీ అనిల్ 10 వేలు డిమాండ్ చేశాడు. మధురానగర్‌లో ఉండే శ్రీకాంత్ నుంచి 10 వేల రూపాయలు పంచాయతీ సెక్రటరీ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గురువారం నల్గొండ జిల్లాలో కూడా ఏసీబీ రైడ్స్‌లో ఏకంగా తహసీల్దార్ దొరికిపోయాడు. భూమిని మ్యుటేషన్ చేసేందుకు రూ. 10 లక్షలు డిమాండ్ చేసి.. మొదటి విడత కింద రూ. 2 లక్షలు తీసుకున్న నల్గొండ జిల్లా చిట్యాల తహసీల్దార్ కృష్ణను ఏసీబీ ఆఫీసర్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సంగతి తెలిసిందే.


TIMES OF VARTHA (12-10-2025)_times of varha main (13-2).qxd 10/12/2025 6:27 AM Page 8

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# బాహుబలికి తొలుత నెగెటివ్ టాక్

**● దిమ్మ తిరిగినంత పనైందన్న రాజమౌళి**



బాహుబలి విడుదలయిన వెంటనే బ్యాడ్ టాక్ రావడంతో రాజమౌళి ఆధపడ్డారు. దీన్ని ఎలా తట్టుకోవాలన్న ఆలోచనలో పడిపోయారు. అయితే క్రమంగా పాజిటివ్ టాక్ రావడంతో పాటు చిత్రం భారీ హిట్ కొట్టింది. ఎస్.ఎస్.రాజమౌళి వలం పేరు మాత్రమే కాదు.. ఇదొక బ్రాండ్. ఆయన మేకింగ్, టేకింగ్‌తో భారతీయ సినిమా, ముఖ్యంగా తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తం చేశారు. ఇన్నేళ్ల సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఆయన అపజయం అంటూ చూడలేదు. కానీ, తాను తీసిన ఓ సినిమా విడుదల సందర్భంగా వచ్చిన టాక్ విని నిరాశకు గురయ్యారట. ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని జక్కన్నే స్వయంగా పంచుకున్నారు. బాహుబలి: ది బిగినింగ్' విడుదలైన రోజున వచ్చిన టాక్ విని చాలా నిరాశకు గురయ్యా. అది తొలి పాన్ ఇండియా ఫిల్మ్. తెలుగుతో సహా దక్షిణాది భాషలతో పాటు, ఉత్తరాదిలోనూ విడుదల చేశాం. అమెరికా, యూఏఈ సహా ప్రపంచవ్యాప్తంగా పలు




భాషల్లో తీసుకొచ్చాం. ఈ మూవీకి సంబంధించి మాకు ప్రధాన ఆదాయ వనరు తెలుగు రాష్ట్రాలే. ఇక్కడినుంచే ఎక్కువ కలెక్షన్లు వస్తాయని అనుకున్నాం. అమెరికా సహా ఇతర దేశాల్లో మూవీ బాగుందని టాక్ వినిపించింది. కానీ, తెలుగులో షో పడగానే నెగెటివ్ టాక్ బయటకు వచ్చింది. ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద ఫ్లాప్ మూవీ అని ప్రచారం జరిగింది. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డా. ఎందుకంటే నన్ను నమ్మి నా నిర్మాతలు ప్రసాద్ దేవినేని, శోభు యార్లగడ్డ నాతో మూడేళ్ల పాటు ప్రయాణం ప్రయాణం చేయడమే కాదు, 'బాహుబలి'పై ఎంతో ఖర్చు చేశారు. వారిని ఎలా బయటకు తీసుకురావాలో నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నెమ్మదిగా పాజిటివ్ టాక్ మొదలై, 'బాహుబలి2'పై అంచనాలను పెంచింది అని రాజమౌళి చెప్పుకొచ్చారు. తాను నిత్య విద్యార్థినని ఎప్పుడూ ఏదోఒకటి నేర్చుకుంటూనే ఉంటానని ఆ సందర్భంగా పంచుకున్నారు. హాలీవుడ్ మేకర్స్ ప్రణాళిక, నిర్వహణ, పని ప్రదేశం, పని సమయం ఇవన్నీ తనకెంతో ఇష్టమని తెలిపారు. తన జీవితంలో ముగ్గురు వ్యక్తులు ఎప్పుడూ స్ఫూర్తి నింపుతారని అన్నారు. ' ప్రస్తుతం మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు 'బాహుబలి' చిత్రాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్టోబరు 31న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

# జక్కన్న పుట్టిన రోజు మరో అద్భుతం

**త్వరలోనే అంటూ మహేశ్ విషెస్**


టాలీవుడ్‌కు ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన దర్శకుడు.. ఆర్ఆర్ఆర్‌తో తెలుగు చలనచిత్ర పరిశ్రమను అంతర్జా తీయంగా అందలం ఎక్కించిన దర్శక ధీరుడు రాజమౌళి. అక్టోబర్10న జక్కన్న పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఒక స్పెషల్ ఫొటోతో విషెస్ చెప్పారు. రాజమౌళితో దిగిన ఫొటో పంచుకున్న మహేశ్.. 'ఇండస్ట్రీలో ఉన్న ఒకేఒక్క దర్శకధీరుడు రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు తెరకెక్కించేవన్నీ అద్భుతాలే. మీ నుంచి మరో అద్భుతం త్వరలోనే రానుంది' అని రాసుకొచ్చారు. అందులో మహేశ్ ఎస్ఆర్ఎంబి29 లుక్‌లో ఉండడంతో ఈ ఫొటో వైరల్ అవుతోంది. ప్రస్తుతం మహేశ్ – రాజమౌళిల కాంబినేషన్‌లో ఈ మూవీ తెరకెక్కుతోంది. భారీస్థాయిలో రానున్న ఈ ప్రాజెక్ట్‌కు 'వారణాసి' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నవంబర్ 16న దీన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం. ఇందులో మహేశ్ సరసన ప్రియాంకచోప్రా కథనాయికగా నటించనున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు



కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు.

# ౫౦౦ కోట్ల క్లబ్‌లో కాంతారా

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మరో ఘనతను సొంతం చేసుకుంది. విడుదలైన 9 రోజుల్లోనే రూ.500 కోట్ల క్లబ్‌లో స్థానం సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా సాధించిన వసూళ్లను తెలుపుతూ నిర్మాణసంస్థ తాజాగా పోస్టర్ విడుదల చేసింది. వరల్డ్ వైడ్‌గా రూ.509 కోట్లు సాధించినట్లు తెలిపింది. ఇప్పటికే పలు సినిమాల రికార్డులు తిరగరాసిన 'కాంతార 1'.. ఇప్పుడు 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన రెండో సినిమాగా నిలిచింది. త్వరలోనే మొదటి స్థానంలోకి వెళ్లే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ ఏడాదిలో విడుదలైన 'ఛావా' రూ.600 కోట్లతో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల వరుసలో టాప్‌లో ఉంది. 'కాంతార 1' థియేటర్‌లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. దీంతో ఈ రికార్డును మరికొన్ని రోజుల్లోనే బీట్ చేసి టాప్‌వన్‌లో నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సినిమా విజయం సాధించడంతో రిషబ్ వరుస ఇంటర్వ్యూలతో దీన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇండస్ట్రీలో ఎంతోమంది టాలెంటెడ్ దర్శకులు ఉన్నారు.




వారందరితో పోలిస్తే నేను చిన్న పిల్లాడిని. కానీ, వాళ్లందరూ కాంతారపై ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఈ విజయం నా బాధ్యతను రెట్టింపు చేసిందని చెప్పారు.

# ఓటిటిలోకి కిష్కింధపురి


**● బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి'**

కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందింది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జీ5 వేదికగా అక్టోబర్ 17 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దీని ఓటీటీపై కొన్ని రోజులుగా ఎన్నో తేదీలు సోషల్ మీడియాలో షేర్ అయ్యాయి. ఇప్పుడు జీ5 ఈ తేదీని అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 17 సాయంత్రం 6 నుంచి ఈ సినిమా ఓటీటీలోకి అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది. అలాగే అక్టోబర్ 19 సాయంత్రం జీటీవీలో దీన్ని ప్రదర్శించనున్నట్లు తెలిపింది.రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునేవాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్నసువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989లోనే పాడుబడినస్టేషన్ అది. సువర్ణమాయలోకి అడుగుపెట్టిన 11 మందిలో ఎవరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు.మరి చిన్నారిని రక్షించాడా? మిగిలినవాళ్లపరిస్థితి ఏమిటి? అసలు ఆవేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలామారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లిన వాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ.

# వర్కింగ్ అవర్స్ కారణంగా భారీ ప్రాజెక్టులకు దూరం


**● దీపికపై ఆరోపణల నేపథ్యంలో సంచలన కామెంట్స్**

కల్కి 2 నుంచి ఔట్ అయ్యాక దీపికా పదుకొణె ఏదో విషయంలో ఈ మధ్య వార్తల్లో ఉంటున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారని అగ్ర కథానాయిక దీపికా పదుకొణె అన్నారు. వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె భారీ ప్రాజెక్ట్ల నుంచి వైదొలిగారని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై ఎట్టకేలకు తాజాగా ఆమె స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒక ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బందిపెట్టే వాటిని అంగీకరిం చను. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది సూపర్‌స్టార్‌లు, అగ్ర హీరోలు ఎన్నోఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేం రహస్యం కాదు. కానీ, ఇన్నే ళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవ లేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే మొత్తం విషయం తప్పుదోవ పడుతుంది. అందుకే వాళ్ల పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ, చాలామం ది హీరోలు 8 గంటలే పని చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు.. వారిలో చాలామంది సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే షూటింగ్‌లలో పాల్గొంటారు. వారాంతాల్లో పని చేయరని తెలిపారు. న్యా యంగా పోరాటం చేస్తున్న కారణంగా మీరు ఇబ్బందిపడ్డారా అని అడిగిన ప్రశ్నకు దీపిక స్పందించారు. నేను దీన్ని చాలాసార్లు ఎదుర్కొ న్నాను. ఇది కొత్తేం కాదు. దీన్ని ఎలా వెల్లడిం చాలో కూడా నాకు తెలియడం లేదు. ఎన్నో పోరాటాలను నిశ్శబ్దంగా ఎదుర్కొన్నాను. కానీ, కొన్ని కారణాల వల్ల అవి బహిరంగంగా మార తాయి. నేనెప్పుడూ దేనిపైనా స్పందించను. నిశ్శబ్దంగా యుద్ధాలను చేయడం మాత్రమే నాకు తెలుసు. అలా చేస్తేనే అది గౌరవంగా, హుందాగా ఉంటుంది' అని దీపిక సమాధానమిచ్చారు.



# రామ్..ఆంధ్రా కింగ్ మూవీ

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, దర్శకుడు మహేష్ బాబు పి కాంబోలో తెరకెక్కుతున్న యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్. ఇందులో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తుండగా, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణెళిష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగు తుంది. ఈ



సినిమాకి వివేక్ / మెర్విన్ సంగీతం అందిస్తుండగా. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశా యి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఇక ఈ సాంగ్ రిలీజ్ అయిన కొద్ది సేపటికే ట్రెండింగ్ అయింది కూడా. ఇటీవల ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 28న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ 'మైత్రీ మూవీ మేకర్స్' అనౌన్స్ చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేసింది.. ఈ ఏడాది మీ జీవితాన్ని బిగ్ స్క్రీన్‌పై తిరిగి చూడడానికి రెడీగా ఉండండి. ఆంధ్ర కింగ్ తాలూకా నవంబర్ 28న గ్రాండ్ రిలీజ్' అంటూ రాసుకొచ్చారు. అలాగే తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో అప్ డేట్ వచ్చింది.. మేకర్స్ ఈ మూవీ టీజర్ రిలీజ్ వివరాలను వెల్లడించారు. అక్టోబర్ 12న విడుదల కాబోతున్న టీజర్‌లో రామ్, భాగ్యశ్రీ మధ్య ఉండే సీన్ సినిమాటిక్ థీమ్‌ను హైలైట్ చేసేలా ఉన్నయట. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకుల్ని ఆకట్టుకోగా.. మరి టీజర్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999